# విలువ.

విశ్వనాథ గణపతిరావు

గతించిన భార్యవల్ల పొందగలిగిన లబ్ధిని పొందిన వ్యక్తి, బిడ్డలను నిర్లక్ష్యం చేసి విలాసాలలో మునిగి తేలసాగాడు. ఆ పిల్లలకు తల్లిగా మాత్రమే ఆ ఇంటికి వచ్చిన స్త్రీ మూర్తి అతగాడిని లొంగదీసిన వైనం-

"అవును సార్! నలుగురు పిల్లలు." దీనంగా అన్నాడు ఆదిమూర్తి.

అతడి వయస్సు ముప్పై అయిదేళ్ళకు పైబడి ఉంటుంది. భార్య చనిపోయి ఆరు నెలలు అయిపోయినా ఆమెకు రావలసున్న గ్రాట్యుటీ, ప్రావిడెంట్ ఫండ్ రాలేదు. ఉద్యోగం లేని అతను, నలుగురు పిల్లలు ఆమె జీతం మీదే ఆధారపడి ఉండేవారు. ఆమె చనిపోవడంతో ఆర్థికంగా, మానసికంగా దెబ్బ తిన్నారు.

"నీ భార్యకు రావలసినవన్నీ ఓ వారం, పది రోజుల్లో వచ్చేలా చేస్తామన్నాం కదా! ఇంకా ఏం కావాలి?"

"అదే సార్! నాకు ఉద్యోగం లేదు. నా నలుగురు పిల్లల్ని పోషించుకుంటూ, చదివించుకోవాలంటే చాలా కష్టం కదా సార్! అందుకని...." అంటూ అర్ధోక్తిలో ఆగిపోయి అతని వైపు చూశాడు.

రివాల్వింగ్ ఛెయిర్‌లో కూర్చున్న ఆ కంపెనీ డిప్యూటీ మేనేజర్ దయాకర్ చూస్తున్న ఫైల్‌లోంచి తల ఎత్తి- "నీ భార్య ఉద్యోగం నీ కివ్వమంటావ్! అంతేనా?" అంటూ అతడి ముఖంలోకి చూశాడు.

అసలు విషయం అర్థమయిపోయినందుకు ఆయన వైపు 'అవు'నన్నట్టు చూశాడు బెరుకుగా ఆదిమూర్తి.

"సారీ, ఆదిమూర్తి గారూ! ఇప్పటి వరకు భర్త పోతే భార్యకు గాని, వాళ్ళ పిల్లలకు గాని జాబ్ ఇచ్చే పద్ధతి ఈ కంపెనీలో ఉంది గాని ఇప్పుడు మీరు కోరినట్లు ఇవ్వడానికి రూల్స్ ఒప్పుకోవు."

"అలా అనకండి, సార్! ఆడ, మగా తేడా లేకుండా అన్ని ఉద్యోగాలూ సమానంగా ఇస్తున్న ఈ రోజుల్లో ఇలా ఇవ్వడం పడదంటే నాలాంటివాడు ఏమయిపోతాడు సార్! సార్! ఈ విషయంలో నా మీద, నా పిల్లల మీద కాస్త దయ చూడండి. చనిపోయిన నా భార్య మీ ఆఫీసులోనే టైపిస్టుగా పని చేసేది కదా..."

"సరే సరే! ఈవెనింగ్ మాకు బోర్డు మీటింగ్ ఉంది. దానిలో ఈ పాయింట్ లేవనెత్తి రేపే విషయం చెబుతాను."

"అలాగే సార్!"

"రేపు సాయంత్రం మా ఇంటికి రా" అంటూ ఎలా రావాలో, ఏం తీసుకు రావాలో అర్థమయ్యేలా సైగచేసి చెప్పాడు.

అది చూసి ఇక తనకు ఉద్యోగం ఖాయమని తెగ ఆనందపడిపోతూ- "అలాగే సార్!" అంటూ ఓ సెల్యూట్ పారేసి రూమ్ నుంచి బయటకొచ్చేశాడు ఆదిమూర్తి.

భార్య పేరున వచ్చిన ఎల్.ఐ.సి. డబ్బులోంచి పదివేలు తీసి మరునటి రోజు మేనేజర్ ఇంటి కెళ్ళాడు. చనిపోయి కూడా భార్య సహాయపడుతున్నందుకు మనసులోనే అభినందించాడు.

★ ★ ★

మొత్తానికి ఆదిమూర్తి ఉద్యోగస్తు డైపోయాడు. క్లర్క్ కమ్ టైపిస్టు. చేతినిండా డబ్బులొచ్చే ఉద్యోగం.

సాయంత్రం పూట ట్రిమ్‌గా తయారయి క్లబ్బుల కెడుతున్నాడు. అక్కడ ఆఫీసు కొచ్చే పార్టీలతో పార్టీల్లో మునిగి తేలుతున్నాడు. ఇతడి కోసం ఎదురు చూసే భార్య ఎలాగూ లేదు గనుక

## లోకో భిన్న రుచిః

పార్టీలలో చాలా అనంద దాయకంగా ఉండే గమ్మత్తులలో ఇది ఒకటి.

వస్తువును చూడ కుండా కేవలం రుచి చూసి, ఆ వస్తువు ఏమిటో పోల్చుకోవడం చాలా సులభం అని చాలా మంది అనుకుంటూ ఉంటారు. తిను బండారాలను పోల్చుకో డానికి ఒక్క నాలిక చాలదు; కళ్ళూ, ముక్కూ కూడా అవసరమే అని రుజువు చేసే గమ్మత్తు ఇది.

పార్టీలో అయిదారు గురికి కళ్ళకు గంతలు కట్టి, వరసగా కూర్చో బెట్టు. మిగిలిన వారం దరూ చూస్తూనే ఉంటారు.

అంతకు ముందే సిద్ధంగా ఉంచిన కొన్ని తిను బండారాలను చెమ్చాతో తీసి, వాళ్ళ నోళ్ళల్లో వేసి, నమిలి మింగి ఆ వస్తువు పేరు ఏమిటో చెప్పు కోమని అడుగు.

వాళ్ళ నోళ్ళల్లో వేసేవి తినదగ్గ వస్తువు ఏదైనా కావచ్చు. [తినకూడని వస్తువు ఏదీ నోట్లో వెయ్యనని ముందుగానే వారికి వాగ్దానం చెయ్యడం మంచిది].

## హమేషా - తమాషా

కంది పిండి, పేల పిండి, చిమ్మిలి, ముద్దగా చేసిన అరటి పండు; హార్లిక్సు; కాల్చి నెయ్యి రాసి పిండిగా దంపిన అప్పడాలు, పిండిగా కొట్టిన రక రకాల వడియాలు, వట్టి మంచినీళ్ళు, తేనె, షర్బత్తు, జావ, పొడి చేసిన ఇడ్లీ, కొబ్బరి పచ్చడి, ఉప్పు వెయ్యని ఉప్మా హల్వా — ఇటువంటి ఏ వస్తువు లైనా సరే వాళ్ళ నోళ్ళల్లో వెయ్యవచ్చు. ఒకే సమయంలో అందరి నోళ్ళల్లోనూ ఒకే వస్తువును వెయ్య నక్కరలేదు.

వాటిని రుచి చూసిన, నమిలి మింగి, వాళ్ళకు అర్థమైన పేర్లు చెబుతూ ఉంటే పార్టీ అంత నవ్వుల మయం అయిపోతుంది. ఏమంటే వాళ్ళు చెప్పే పేర్లు చాలా భాగం తప్పు అయి ఉంటాయి! పరిచితమైన వస్తువులనే కళ్ళకు గంతలు కట్టి నంతమాత్రాన పోల్చుకోలేక పోవడం చాలా ఆశ్చర్య కరంగా ఉంటుంది.

దీనికి కారణ మేమిటంటే వస్తువులను గుర్తు పట్టడంతో అతి ముఖ్యమైన ఇంద్రియం కన్నే నాలుక, ముక్కు అంత సున్నిత మైనవి కావు. నిజానికి ఈ మూడు ఇంద్రియాలూ కలిసి అందించిన సమాచారం ఆధారంగా మన మెదడు ఆయా వస్తువులను గుర్తు పట్ట గలుగుతుంది.

జలుబు చేసినప్పుడు వస్తువు రుచి సరిగ్గా తెలియక పోవడం అందరికీ అనుభవంలో ఉన్నదే. రుచి తెలుసుకునే నాలుక సరిగ్గానే పనిచేస్తు న్నప్పటికీ, ముక్కు దిబ్బడ వల్ల, వాసన తెలియక పోవడం వల్ల - ఈ సమాచార లోపం కారణంగా మన మెదడులోని కంప్యూటరు ఆ వస్తువు రుచిని సరిగ్గా అంచనా వేయలేక పోతుంది.

కనుక, రుచి అనే పరిజ్ఞానం సరిగ్గా కలగడానికి దాని ఆకారాన్ని దాని సువాసననీ తెలియ జెప్పే కన్నూ ముక్కూ కూడా అవసరమే.

డా.మహీధర నళినీ మోహన్



ఆమె దగ్గర పొందాల్సిన సుఖం కూడా అక్కడే పొంది మరీ ఏ అర్ధరాత్రికో ఇంటికి చేరుతున్నాడు.

పిల్లల్ని చూసుకుంటూ ఇంటి దగ్గర ఉండే అత్తగారు అతడి పరిస్థితి చూసి "నీ విలా చేస్తే నీ పిల్ల లేమైపోతారో కాస్త ఆలోచించు" అని రెండు మూడుసార్లు చెప్పింది.

"ఆ పిల్లల బాధ్యత నాదే కాదు. నీ కూతురిది కూడా. కాని అది వాళ్ళను వదిలేసి వెళ్ళిపోయింది. మరి నా ఒక్కడికే పట్టిందా ఆ బాధ్యత?" అంటూ తాగిన మత్తులో జోగుతూ అక్కడి నుంచి గదిలో కెళ్ళి మంచంమీద బోర్లా పడుకుండిపోవడం, ఉదయాన్నే లేచి హడావిడిగా తయారై ఆఫీసుకి వెళ్ళిపోవడం అలవాటు చేసుకున్నాడు ఆదిమూర్తి.

ఆ పిల్లల్ని పట్టుకుని గొల్లున ఏడవడం తప్పా ఏం చేయలేకపోయేది ఆ పిల్లల అమ్మమ్మ శారదమ్మ.

★ ★ ★

శారదమ్మకు పక్కిం టావిడ "భార్యపోయిన బాధలో మీ అల్లుడు అలా ప్రవర్తిస్తున్నాడేమో! మీ అల్లుడికి మరలా పెళ్ళి చేస్తే సరిపోతుంది కదా?" అని సలహా ఇచ్చింది.

"నీవు చెప్పింది బాగానే ఉంది వర్ధనమ్మ. మొన్నను నే ననుకున్నాను కూడా. కాని ఎలాంటిది వస్తుందో? పిల్లల్ని బాగా చూసుకుంటుందో లేదోనన్న భయంగా ఉంది" అంది భయంభయంగా.

"చూసుకునే ఆమెనే తెచ్చి చేయాలి మరి! లేకపోతే ముత్యాల్లాంటి పిల్లలు అన్యాయ మయిపోతారు."

"అదేనమ్మా నా భయం! ఏ రాక్షసో వచ్చి ఆ పిల్లల్ని బాధ పెడితే ఏ లోకాన ఉందో నా కూతురు నన్ను మాత్రం క్షమించదు."

కూతురు మదిలో మెదిలి కళ్ళ వెంట నీళ్ళు జలజల్లా రాలపోసాగాయి శారదమ్మకు. అక్కడే

బిక్కుబిక్కువ చూస్తూ నిలుచున్న నలుగురు పిల్లల్ని కౌగలించుకుని గుండె చెరువయ్యేలా ఏడవసాగింది.

★ ★ ★

ఆదిమూర్తి మీనాక్షిని పెళ్ళి చేసుకున్నాడు. ఇలా అనేకన్నా మీనాక్షే ఆదిమూర్తిని కోరి పెళ్ళి చేసుకుందంటే బావుంటుంది. పెళ్ళి చేసుకుని ఇంట్లో కడుగు పెట్టిన రోజే పిల్లల్ని దగ్గరకు చేరదీసుకుని శారదమ్మను వెళ్ళిపొమ్మంది. ఆదిమూర్తి మాట్లాడలేదు కొత్త పెళ్ళాం మీద మోజుతో. కాని అది బెడిసి కొడుతుం దనుకోలే దతను.

ఏడుస్తూనే వెళ్ళిపోయింది శారదమ్మ.

ఆ రోజు నుంచి పిల్లలకి తనే స్వయంగా అన్ని పనులూ చూస్తూ వచ్చింది మీనాక్షి. మంచి స్కూళ్ళలో చేర్పించింది. వాళ్ళ ముద్దూ ముచ్చటా చూస్తూ పిల్లలకు కన్నతల్లి లేని లోటు తీర్చేసింది కొద్ది రోజుల్లోనే.

ఇది చూసిన ఆదిమూర్తికి ఒళ్ళు మండిపోయింది. అందుకే పనులన్నీ చూసుకుని పిల్లలకు భోజనాలు పెట్టి వంటిల్లు సర్దుకుని నిదానంగా తన పడక మీదకు చేరిన మీనాక్షిపై విరుచుకు పడ్డాడు.

"నీవు నాకు భార్యగా వచ్చావా? లేక ఈ ఇంటి పనిమనిషివై వచ్చావా?" అన్నాడు.

"మీరు నవ్వులాటకు అడుగుతున్నారా? లేక సీరియస్‌గానే అడుగుతున్నారా?" అంటూ తమలపాకులకు సున్నం రాయసాగింది.

"సీరియస్‌గానే అడుగుతున్నాను!"

"అయితే చెబుతాను వినండి! నేను ఆ పిల్లలకి తల్లిగానే వచ్చాను. అలా రావాలంటే మిమ్మల్ని భర్తగా స్వీకరించాలి గనుక తప్పలేదు."

"అంటే నువ్వు నన్ను ఇష్టపడి పెళ్ళి చేసుకోలేదా?"

"లేదు!" ఖండిస్తున్నట్టే అంది.

"అయితే నువ్వు నా కక్కరలేదు. తక్షణమే వెళ్ళిపో!"

"అలాగే. పిల్లల్ని తీసుకుని నా పుట్టింటికి వెళ్ళిపోతాను!" చేతిలో తమలపాకుల్ని పళ్ళెంలో పడేసి లేచి నిలుచుంది.

"వాళ్ళమీద నీకేం అధికార ముంది?"

"వాళ్ళు నా స్నేహితురాలి పిల్లలు. ప్రస్తుతం నా పిల్లలు కూడా!"

"అంటే?" సంశయిస్తూనే అడిగాడు.

"చనిపోయిన నీ భార్య శ్యామల, నేనూ కాలేజీలో ఒకే క్లాసులో చదువుకున్నాం. తనను చూడాలని ఓ రోజు ఈ ఇంటి కొచ్చాను. అప్పుడు తెలిసింది శ్యామల చనిపోయిందని. పిల్లల విషయం అడిగితే అంతా వివరంగా చెప్పారు మీ అత్తగారు. అప్పుడే నే నో నిర్ణయాని కొచ్చాను. నీ గురించి అంతా తెలుసుకున్నాను. లంచం ఇచ్చి నా స్నేహితురాలి వారసత్వంతో నీవు ఉద్యోగం సంపాదించిన సంగతీ నాకు తెలుసు. నేను తలచుకుంటే నీ ఉద్యోగం అయి నిముషాల్లో పీకించి బికారిని చేసేయగలను."



ఫోటో: డి. సీతారామమూర్తి [ఒంగోలు]

ఆ మాటలు వింటుంటే ఆదిమూర్తి గొంతు తడారిపోయింది. అతికష్టం మీద గొంతు విప్పి "ఎలా?" అన్నాడు.

"నీవు పని చేస్తున్న కంపెనీ జి.ఎం. మా బాబాయే! నే నొక్కసారి ఫోన్ చేసి చెప్పానంటే నీతో పాటు ఆ మేనేజర్ ఉద్యోగం కూడా ఉష్ కాకి అయిపోతుంది."

"వద్దొద్దు! ఆ పని చేయకు. నీ వెక్కడ నుంచి ఎక్కడికీ వెళ్ళకు మీనాక్షీ!" భయంతో గుండె దడదడ కొట్టుకుంది ఆదిమూర్తికి.

"అయితే నేను చెప్పినట్టల్లా నువ్వు వినాల్సిందే!"

"అలాగే. కాని నా కో అనుమానం!"

"ఏమి టది?"

"మా అత్తగారి నెందుకు పంపేశావ్?"

"ఆ ప్రశ్న ఇప్పుడా అడగడం?'

"చెప్పు!"

"పంపేస్తున్నట్టు ఆమెకు ముందే చెప్పాను. ఎందుకు పంపేశానో తెలుసా? ఆమె ఉంటే ఇంట్లో పనులన్నీ ఆమె చూసుకుంటుంది. కనుక పనులన్నీ తనే చేస్తే ఇక మనకు ఇంట్లో ప నేముంటుంది?"

"మనకీ అంటే?" సంశయంగా అడిగాడు.

"రేపట్నుంచి వంట పని, ఇంటి పని మీరు నేనూ సమానంగా పంచుకుని చేయాలి. ఉదయం అయిదు గంటలకే లేవాలి. సాయంత్రం అయిదు గంటలకు ఆఫీసు వదిలితే అరగంటలో ఇంటికి చేరాలి. ఎక్కడి కెళ్ళినా మనం అంతా కలిసే వెళ్ళాలి. వీటిలో ఏది విరుద్ధంగా జరిగినా పరిణామం మరోలా ఉంటుంది" అంటూ హెచ్చరించి అక్కడి నుంచి వెళ్ళిపోయింది మీనాక్షి.

ఆ రాత్రంతా నిద్ర పట్టలేదు ఆదిమూర్తికి. అనారోగ్యంగా ఉన్నా ఏనాడూ ఏ పనికీ సహాయం చేయమని అడక్కపోగా, నిరుద్యోగి అని సానుభూతితో జాలిగా చూసే శ్యామల కళ్ళు ముందు కనిపించి కన్నీళ్ళు రప్పించింది.

ఆవు పోయాకే పాడి విలువ తెలుస్తుం దంటారు. ★



ఫోటో: ఎస్. ఎస్. రెడ్డి [మద్రాసు]